సాక్షి తిరుపతి

శుక్రవారం । 19 । ఏప్రిల్ । 2024



వంచించడానికే..కూటమి

ప్రజలను వంచించడానికే చంద్రబాబు కూటమిని ఏర్పాటు చేసుకున్నట్టు ఎమ్మెల్యే భూమన ఆరోపించారు.

- 8లో



సమరోత్సాహం

జిల్లాలో వైఎస్సార్‌సీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. పలువురు కూటమి నేతలు పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు.

- 8లో



మహిళ అనుమానాస్పద మృతి

శ్రీకాళహస్తి పట్టణంలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.

- 8లో

న్యూస్‌రీల్

నేడు పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి నామినేషన్లు





పుంగనూరు : వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి శుక్రవారం నామినేషన్లు దాఖలు చేయనున్నారు. స్థానిక హనుమంతరాయునిదిన్నెలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో పెద్దిరెడ్డి ముందుగా పూజలు నిర్వహించనున్నారు. అక్కడి నుంచి రామసముద్రం రోడ్డు, ఎన్‌ఎస్‌పేట, పుంగమ్మ చెరువు కట్ట, బ్రాహ్మణవీధి, సెంటర్ లాడ్జి, నాగపాళ్యెం, ఇందిరా సర్కిల్ మీదుగా గోకుల్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. అలాగే ఎంపీ మిథున్‌రెడ్డి తరఫున సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జి ఫకృద్దీన్‌షరీఫ్ ఆధ్వర్యంలో ముస్లింలు రాయచోటికి వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నారు.

ప్రతి రోగికీ నాణ్యమైన వైద్యం



నెలబల్లిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ వద్ద కేంద్ర బృందం వైద్యాధికారులు

దొరవారిసత్రం: గ్రామాల్లోని రోగులకు వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో జాతీయ స్థాయి స్టాండ్స్‌తో పాటు క్వాలిటీ వైద్యం అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని కేంద్రం బృందం అధికారులు సూచించారు. గురువారం నెలబల్లి గ్రామ పరిధిలో ఉన్న వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కేంద్రం బృందం అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందే ప్రతి సేవను, రికార్డుల నిర్వహణను పరిశీలించారు. క్లినిక్ పరిసర ప్రాంతాలను పరిశీలించడమేకాకుండా సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. హెల్త్ సెంటర్‌కు అవసరమైన అన్ని వసతులు కల్పించారని, ఇవన్నీ సంబంధిత వైద్య సిబ్బంది వినియోగించుకోవాలని చెప్పారు. అనంతరం కేంద్రం బృందం అధికారులు డాక్టర్లు ప్రసాద్‌సోమనాథ్‌బండారి, ఇంద్రదిప్‌దాస్ పలు రికార్డులను, ఆన్‌లైన్‌లో మందులు, రోగుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట వైద్యాధికారి చైతన్య, డాక్టర్ చంద్రకళ ఉన్నారు.

‘లెక్క’లు పక్కా!

- ఖర్చుల జాబితా రికార్డులు తప్పనిసరి
- వ్యయ పరిశీలకులు వీజీ శేషాద్రి



మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారి

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీలు, అభ్యర్థులు పెడుతున్న ఖర్చులకు సంబంధించి పది పైసలకు కూడా లెక్కలుండాలని తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిశీలకులు వీజీ.శేషాద్రి తెలిపారు. గురువారం ఆమె కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖర్చుల జాబితా రికార్డులను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన నిబంధనల మేరకు ఖర్చుల వివరాలను లెక్కించాలని చెప్పారు. నోటిఫికేషన్ వరకు పార్టీ లెక్కలోను, నోటిఫికేషన్ తర్వాత ఆయా ఆపార్టీల అభ్యర్థుల లెక్కల్లో ఖర్చులు గణించాలని వివరించారు. జిల్లా ఎక్స్‌పండిచర్ నోడల్ ఆఫీసర్ చరణ్ రుద్రరాజు నేటి వరకు చేపట్టిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆమెకు వివరించారు. సమావేశంలో తిరుపతి, చంద్రగిరి, సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్‌పండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీమ్‌లకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సై

సమరోత్సాహంలో ఎన్నికల యుద్ధానికి అభ్యర్థులు సిద్ధమయ్యారు. నోటిఫికేషన్ విడుదలైన మొదటి రోజే జిల్లా వ్యాప్తంగా మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేశారు. అధికార, కూటమి అభ్యర్థులు నువ్వా..నేనా అనే రీతిలో ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. మొదట ఆలయాల్లో పూజలు, ఆ తర్వాత తల్లిదండ్రుల వద్ద ఆశీర్వాదాలు తీసుకుని నామినేషన్ కేంద్రాలకు తరలివెళ్లారు. ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ పత్రాలు సమర్పించి, ఆపై ప్రచారం పర్వంలో నిమగ్నమయ్యారు.

ప్రారంభమైన నామినేషన్ల పర్వం

- దశమి, తేదీ 18 కావడంతో ఓ సెట్ నామినేషన్ దాఖలు
- ఆలయాల్లో పూజలు.. తల్లిదండ్రుల వద్ద ఆశీర్వాదాలు
- కలెక్టరేట్, తహసీల్దార్ కార్యాలయాల వద్ద పోలీసుల పహారా
- నలుగురికే అనుమతి



ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



వెంకటగిరిలో రామ్‌కుమార్‌రెడ్డి తరఫున నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న ఆయన తల్లి రాజ్యలక్ష్మి

సాక్షి, తిరుపతి: సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో పాటు మొదటి రోజే నామినేషన్ల పర్వం అట్టహాసంగా ప్రారంభమైంది. దశమి ఓ వైపు.. తేదీ 18.. కలిపితే తొమ్మిది అంకె కావడంతో అధికారపార్టీ అభ్యర్థులతో పాటు కూటమి, స్వతంత్ర అభ్యర్థులు కూడా గురువారం నామినేషన్లు దాఖలు చేశారు. మొదటి రోజు మొత్తం 16 మంది నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో తిరుపతి పార్లమెంట్‌కు ఒకరు, మిగిలిన 15 మంది తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, సత్యవేడు, చంద్రగిరి అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు ఆయా రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. తిరుపతి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా భూమన అభినయ్‌రెడ్డి అర్బన్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుకు ముందు తల్లిదండ్రులు టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, రేవతి వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. వెంకటగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తరఫున తల్లి మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. సూళ్లూరుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, వేనాటి సుమంత్‌రెడ్డితో కలిసి నాయుడుపేట శ్రీవిజయగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిలివేటి సంజీవయ్య నియోజకవర్గ కేంద్రం సూళ్లూరుపేటలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. సత్యవేడులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ తరఫున ఆయన భార్య చైతన్య భాను నామినేషన్ దాఖలు చేశారు. కూటమి తరఫున శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని నామినేషన్ దాఖలు చేశారు. ఇదిలా ఉండగా తిరుపతి పార్లమెంట్ లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రిటైర్డ్ ఐఏఎస్ విజయకుమార్ రిటర్నింగ్ అధికారి ప్రవీణ్‌కుమార్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు. తిరుపతి అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థులుగా పెంచలప్రసాద్ వాసల్లి, ఆర్.క్రిష్ణ చైతన్య, బండ్ల చంద్రశేఖర్, నవీన్ బ్యంగి, పి.సోమశేఖర్‌రెడ్డి, శేఖర్ సోదిశెట్టి నామినేషన్లు దాఖలు చేశారు. బీసీవై పార్టీ నుంచి శ్రీకాళహస్తి అభ్యర్థిగా దినడ్ బాబు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు అభ్యర్థిగా బాలగురవం బాబు నామినేసన్ దాఖలు చేశారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు

సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయడంతో పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా వ్యాప్తంగా అన్ని రిటర్నింగ్ కార్యాలయాల వద్ద భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. నామినేషన్ సందర్భంగా కేవలం నలుగురికి మాత్రమే లోనికి అనుమతిస్తున్నారు. మిగిలిన వారు వంద మీటర్ల దూరంలోనే ఆపేస్తున్నారు. లోనికి వెళ్లే ప్రతి ఒక్కరినీ తనిఖీ చేసి పంపుతున్నారు.



తల్లిదండ్రుల వద్ద అభినయ్ ఆశీర్వాదం



తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల వద్ద నామినేషన్ పత్రాలు అందుకుంటూ..



తిరుపతిలో నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి అభినయ్‌రెడ్డి



సత్యవేడులో నూకతోటి రాజేష్ తరఫున నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న ఆయన భార్య చైతన్య భాను

పారదర్శక ఎన్నికలే లక్ష్యం



ఎన్నికల నోటిఫికేషన్‌ను చూపుతున్న కలెక్టర్



కలెక్టరేట్‌లో నోటిఫికేషన్‌ను నోటీస్ బోర్డులో అంటిస్తున్న కలెక్టర్

తిరుపతి అర్బన్: పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, డీఆర్వో పెంచల కిషోర్‌తో కలసి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో గురువారం నుంచే నామినేషన్లు వేయడానికి వీలుంటుందని, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్‌కు ఈ నెల 25వ తేదీ నామినేషన్లకు చివరి గడువుగా పేర్కొన్నారు. అనంతరం పరిశీలించి 29న ఉపసంహరణ ఉంటుందన్నారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థితో పాటు మరో నలుగురు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్లు వేయడానికి వీలుంటుందని వెల్లడించారు. నామినేషన్లను ఉదయం 11 నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ సెలవు దినాలలో నామినేషన్ల స్వీకరణ ఉండదని తెలిపారు. ఇక ఖర్చులన్నీ పక్కాగా గణిస్తామని తెలిపారు. పెయిడ్ న్యూస్ విషయంలో కచ్చితమైన చర్యలు ఉంటాయని వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 18 నుంచి 22 వరకు గడువు ఉందని చెప్పారు. వీరికి ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పౌరసంబంధాలశాఖ జిల్లా అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు.

కోడ్ ఉంది.. జాగ్రత్త

తిరుపతి అర్బన్: ‘సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కోడ్ ఉంది.. కోడ్ నిబంధనలు తప్పకుండా పాటించాలి’అని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన ఇప్పటి వరకు కోడ్ నిబంధనలు అతిక్రమించిన వారిపై చేపట్టిన చర్యలను వివరించారు. అనధికార రాజకీయ ప్రకటనలు 30,861 తొలగించామని చెప్పారు. మరోవైపు కాంట్రాక్ట్ ఉద్యోగులు 8 మందిని తొలగించామని, అలాగే శాశ్వత ఉద్యోగులు 11 మందిపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఏడుగురిని తొలగించామని, మరో ముగ్గురిపై విచారణ జరుగుతోందని తెలిపారు. అంతేకాకుండా ఇతర ఉద్యోగులు 9 మందిని తొలగించినట్టు వెల్లడించారు. ఇప్పటి వరకు రూ.9.2 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

తిరుపతి @ 42



- మండుతున్న ఎండలు
- ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు

తిరుపతి తుడా: మండే ఎండలతో తిరుపతి జిల్లా నిప్పుల కొలిమిని తలపిస్తోంది. వడగాలులకు జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తిరుపతిలో గురువారం అత్యధికంగా 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాబోవు రోజుల్లో ఎండలు మరింత తీవ్రరూపం దాల్చుతాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

ఉక్కపోత

మండే ఎండలు, వడగాల్పులతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రతతో పాటు ఉక్క పోత మొదలవుతోంది. ఇక మధ్యాహ్నం నుంచి మూడు గంటల వరకు తీవ్ర ఎండలు నమోదవుతున్నాయి. సూర్యుడు నిప్పులు కక్కుతూ దూసుకొస్తున్నాడు. జనం వీధిలోకి రావడానికి భయభ్రాంతులకు గురవుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ మొదలు కావడంతో విధుల్లో ఉన్న ఎన్నికల సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే చిరువ్యాపారులపైనా భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. విద్యార్థులు మధ్యాహ్నం ఇంటికి చేరుకునే క్రమంలో ఎండదెబ్బకు గురవుతున్నారు. రోడ్లపై ఎండమావులు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. అర్ధరాత్రి 12 గంటల దాటే వరకు ఉక్కపోత ప్రజల్ని వేధిస్తోంది.





క్లుప్తంగా

రైలు నుంచి జారిపడి మహిళ మృతి



మృతిచెందిన గుర్తు తెలియని మహిళ

గూడూరు రూరల్: నెల్లూరు నుంచి గూడూరు వైపు వచ్చే రైలు మార్గంలో గురువారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో రైల్వే స్టేషన్‌కు ఉత్తరం వైపున సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని మహిళ ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి మృతి చెందినట్లు రైల్వే ఎస్‌ఐ కొండప్ప నాయుడు తెలిపారు. మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లేవన్నారు. ఈమేరకు గుర్తు తెలియని మహిళగా కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

మహిళ అనుమానాస్పద మృతి



గౌరి మృతదేహం

శ్రీకాళహస్తి : ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన పట్టణంలోని ముత్యాలమ్మగుడి వీధిలో గురువారం చోటుచేసుకుంది. ఒకటవ పట్టణ సీఐ నరసింహారావు అందించిన వివరాల మేరకు.. శ్రీకాళహస్తి మండలం, టీఎంవీ కండ్రిగకు చెందిన వెంకటేష్‌రెడ్డి, వాణి దంపతుల కుమార్తె గౌరి(28)ని పట్టణంలోని ముత్యాలమ్మ గుడివీధికి చెందిన పురం అనిల్‌కుమార్‌కు ఇచ్చి 2019లో వివాహం జరిపించారు. అనిల్‌కుమార్ పట్టణంలో ఓ ఎలక్ట్రానిక్ దుకాణం నడుపుతున్నాడు. ఈ దంపతులకు భరత్(7), హర్షవర్ధన్(5) ఇద్దరు పిల్లలు ఉన్నారు. గురువారం మధ్యాహ్నం షాపు నుంచి ఇంటికి వెళ్లి చూడగా గౌరి ఇంట్లో ఉరివేసుకుని ఉన్నట్లు అనిల్‌కుమార్ చెబుతుండగా.. మృతురాలు గౌరి తల్లిదండ్రులు మాత్రం తమ కుమార్తె మృతిపట్ల అనుమానం ఉందని అంటున్నారు. దీంతో గౌరి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

పూరిల్లు దగ్ధం

వాకాడు : వాకాడు ముస్లిం కాలనీలో గురువారం పూరిల్లు దగ్ధమైంది. స్థానికుల కథనం.. గ్రామంలో ఎస్‌కే అల్లాబాషా నివాసం ఉంటున్నాడు. ఆయన శుక్రవారం పనిమీద బయటికి వెళ్లాడు. ఈ క్రమంలో ఏమి జరిగిందో కానీ ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు గమనించి ఇంటి యజమానికి తెలియజేసి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అనంతరం కోట అగ్నిమాపకశాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. సుమారు రూ. 50 వేల వరకు ఆస్తి నష్టం జరిగిందని స్థానికులు తెలిపారు.

వంచించడానికే చంద్రబాబు కూటమి

- ఎన్ని పొత్తులు పెట్టుకున్నా గెలుపు జగనన్నదే
- తిరుపతి ప్రజల గుండెల్లో అభివృద్ధి ప్రధాతగా అభినయ్
- 31వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమన



తిరుపతి 31వ డివిజన్‌లో జనసమూహం నడుమ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి



కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే భూమన, మేయర్ శిరీష



గుమ్మడికాయలు, టెంకాయలతో దిష్టితీస్తున్న స్థానికులు

తిరుపతి మంగళం: మాయమాటలతో ప్రజలను వంచించడానికే చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పడిందని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఆరోపించారు. తిరుపతి 31వ డివిజన్‌లో గురువారం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మగుంట రవి, దుద్దేల బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతోపాటు మేయర్ డాక్టర్ శిరీష ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో భూమనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం బొమ్మగుంట రవి నివాసం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు ప్రపంచ రాజకీయాలకే ఆదర్శంగా నిలిచాయన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం, అభివృద్ధే పరమావధిగా జగనన్న పాలన సాగిందన్నారు. రాష్ట్రంలో ఎలాగైనా అధికారంలోకి రావాలన్న దురాలోచనతో చంద్రబాబు కూటమి ఏర్పాటు చేసుకున్నాడని మండిపడ్డారు. 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో పెత్తందారులకు కొమ్ముకాయడం తప్ప పేదలకు చేసిందేమీ లేదని ఎద్దేవాచేశారు. అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు ఒక్కడిగా పోటీచేసే ధైర్యం లేక జనసేన, బీజేపీతో పొత్తులు పెట్టుకున్నాడని మండిపడ్డారు. తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధిని చూసి ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోతున్నారన్నారు. తిరుపతిలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని కూటమి నాయకులు తమపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆరోపణలకు భయపడి అభివృద్ధిని ఆపే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, పాముల రమేష్‌రెడ్డి, దేవదానం, తొండమనాటి వెంకటేష్‌రెడ్డి, కంకనాల రమేష్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మల్లం రవిచంద్రారెడ్డి, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్, కార్పొరేటర్లు శేఖర్‌రెడ్డి, పొన్నాలచంద్ర, నరేంద్ర, ఆరణి సంధ్య, ఆదిలక్ష్మి, దూదికుమారి, కల్పనా యాదవకృష్ణ, మట్లి వెంకటరెడ్డి, పార్టీ నాయకులు తిమ్మారెడ్డి, చిరంజీవి, చెంగల్రాయులు, కన్నయ్య, దాము, ఊతుకుంట మోహన్, ఇమ్రాన్, యాదవకృష్ణ, పుష్పలత, గల్లా కవిత, పుణీత, శారద పాల్గొన్నారు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సమరోత్సాహం

40 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



శ్రీకాళహస్తి : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మండలం, ఎంపేడు పంచాయతీ నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. శ్రీకాళహస్తి వైఎస్సార్‌సీపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు నాగోలు శ్రీనివాసులురెడ్డి సారథ్యంలో 40 కుటుంబాలకు పార్టీతీర్థం పుచ్చుకున్నారు. పట్టణ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చెంచయ్య యాదవ్, పుల్లూరు చెంచురామిరెడ్డి, నెల్లూరు ప్రతాప్, ముండే వెంకటేష్, తాటిపర్తి కిరణ్‌కుమార్‌రెడ్డి, బుడతొట్టి చిరంజీవి, మనవాసి నరసింహయాదవ్, పుల్లూరు చెంగారెడ్డి, పాదం సునీల్, రాజు తదితరులు ఉన్నారు.

21వ వార్డులో 30 మంది చేరిక

శ్రీకాళహస్తి పట్టణంలోని 21వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు 30మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

150 కటుంబాలు చేరిక



వెంకటగిరి రూరల్ : పార్టీలో చేరిన కడగుంట టీడీపీ నేతలతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి రూరల్: బాలాయపల్లి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, బాలాయపల్లి వైస్ ఎంపీపీ వాన పార్వతి, సర్పంచ్ ఒప్పతొట్టి అంకయ్య ఆధ్వర్యంలో కడగుంట గ్రామం నుంచి సుమారు 150 కుటుంబాలు వెంకటగిరిలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి రామ్‌కుమార్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. జేసీఎస్ కన్వీనర్ బాబిచౌదరి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరి కోటేశ్వరరెడ్డి, రామలచేను మాధవయ్య, సొదారం వజ్రం, వాన చినకాటయ్య, కృష్ణయ్య, ప్రసాద్, పెద్దగంగయ్య, నాగువులు, మేకల చిన్నయ్య, ఒప్పతొట్టి చిన అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకి



నెరబైలు: వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ఎర్రావారిపాళెం మండలం, నెరబైలు పంచాయతీ వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా మారుతోంది. పంచాయతీలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి 20 కుటుంబాలు చేరాయి. గురువారం తుమ్మలగుంట నివాసం వద్ద తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్‌సీపీలో చేరిన వారిలో గంటా నారాయణ, నాగేంద్రబాబు, రెడ్డెప్ప, చిరంజీవి, నాగులయ్య, సుబ్బయ్య, మణి, చిట్టిబాబు, ఎం.సుబ్బయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ పంచాయతీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగార్జున, తలకోన బోర్డ్ మెంబర్ జయంత్ పాల్గొన్నారు.

టీడీపీకి టూలెట్ బోర్డు తప్పదు



కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి నివాసంలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

- కలిమిలిని కలసిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి
- గతంకంటే అత్యధిక మెజార్టీ సాధిస్తామని వెల్లడి

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలంగా ఉందని, భవిష్యత్‌లో టీడీపీ టూలెట్ బోర్డులు పెట్టుకునే పరిస్థితికి వస్తుందని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎద్దేశా చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పరిశీలకులు ఎమ్మార్సీరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు కొడవలూరు ధనంజయ్యరెడ్డితో వెంకటగిరిలోని కలిమిలి నివాసంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, బాలాయపల్లి, డక్కిలి ఎంపీపీలు గూడూరు భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్, రూరల్ నాయకులు తంబిరెడ్డి శివారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తొలుత కలిమిలి నివాసానికి విచ్చేసిన నేదురుమల్లికి డక్కిలి జెడ్పీటీసీ కలిమిలి రాజేశ్వరి శాలువ కప్పి పుష్పగుచ్ఛంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయ సాధన దిశగా రాష్ట్రంలో 175కి 175 స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకునేలా ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి సేవలు వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి ఎంతో అవసరమని చెప్పారు. అనంతరం కలిమిలి రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. వెంకటగిరి నియోజకవర్గంలో గత మెజార్టీ కన్నా అత్యధిక మెజార్టీతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపిస్తామని చెప్పారు. అనంతరం వెంకటగిరి రాజాలు, ఎస్వీబీసీ చైర్మన్ డాక్టర్ వీబీ.సాయికృష్ణయాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్రలను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతుశారద, పట్టణ కన్వీనర్ జీ.ఢిల్లీబాబు, కౌన్సిలర్ ఆరి శంకరయ్య, నాయకులు దొంతు బాలకృష్ణ, బొల్లంపల్లి కృష్ణ, పేచీరాజ్, తలపల మల్లికార్జున్, అల్లం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి



ఎన్నికల నియమావళి పత్రాలను విడుదల చేస్తున్న ఆర్వో చంద్రముని

సూళ్లూరుపేట రూరల్: ఎన్నికల నియమావళిని అభ్యర్థులు, రాజకీయ నాయకులు తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల ఆర్వో చంద్రముని తెలిపారు. సూళ్లూరుపేట తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ అందజేసిన ఎన్నికల నియమావళి పత్రాలను ఆర్వో విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ అభ్యర్థులతో వచ్చే వ్యక్తులు నామినేషన్ కేంద్రం వద్ద వంద మీటర్ల దూరంలో ఉండాలన్నారు. ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 22వ తేదీలోపు సబంధిత తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

తిరుమలలో వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం రాత్రి శ్రీరామపట్టాభిషేకం అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామివారి ఉత్సవమూర్తులకు విశేష సమర్పణ చేపట్టారు. సాయంత్రం 5 గంటలకు సహస్రదీపాలంకారసేవ నిర్వహించారు. ఆ తరువాత శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామివారి ఉత్సవమూర్తులను తిరు మాడ వీధుల్లో ఊరేగించారు. రాత్రి 8 నుంచి 9 గంటల వరకు శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలి చెంత శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామివారి ఉత్సవ మూర్తులను వేంచేపు చేసి పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం సుగ్రీవుడు, అంగదుడు ఉత్సవమూర్తులను వేంచేపు చేసి, వారితోపాటు ఆంజనేయస్వామివారికి పుష్పమాలలు సమర్పించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DIRECT FINAL YEAR

Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry 9381287629

MUSIC & DANCE

రక్షిత్ మ్యూజిక్ స్కూల్‌లో Vocal, Violin, Key Board, Guitar, Dance, Acting & అన్నమయ్య కీర్తనలు నేర్పబడును. Comfort Times, Online Classes also. 9381287629.

Real Estate

FLAT FOR SALE

Tirupati Near Vaikuntapuram Arch LC Residency 1st Floor, South Face 1055Sft, Fully Wood Work. ✆954270 6554, 7396478833.

PLOT FOR SALE

నాయుడుపేట నుండి 4K.Mదూరంలో 140 ఎ.ల హై వెంచర్లో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన తుడా అప్రూవల్ ప్లాట్లు కలవు. 1 Sqft 375 రూ. మాత్రమే.. 99660 66111.

TOURS & TRAVELS



తేది:15/05 గోవా టూర్ 7 రో. 9 వేలు, తేది: 25/05 కేరళ యాత్ర 7 రో. 9 వేలు, 2x2 లగ్జరి బస్సు, టీ, టిఫిన్, శాఖాహార భోజనం. సంకల టూర్స్, తిరుపతి, ✆7730810126.

Wanted

హోటల్ శరవణభవన్,తిరుపతి(కపిలతీర్థం దగ్గర)TML బైపాస్ రోడ్డులో పనిచేయుటకు సప్లయర్స్,స్టాల్‌బాయ్స్ కావలెను.మంచి జీతము+ భోజనం,రూం ఫ్రీ,9440275999,0877-7964066.

Required Male/ Female Warden Cum Teacher for Vidvas School, Kalur, Tirupati (R), Attractive Salary based on Experience, Performance and Qualification. Cont: 7995550239, 7995550238.

తిరుమలలో గెస్ట్ హౌస్‌లో పనిచేయుటకు House Keeping స్టాఫ్ కావలెను. 8 Hrs డ్యూటీ & హోటల్ మేనేజ్‌మెంట్ చేసినవారు కావలెను Contact : Head Office, Xeon Systems, Bangalore, Ph: 9739200555.

తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్‌కి అనుభవం గల స్టోర్ కీపర్స్(12K-14K), స్టీవార్డ్స్ (10K-12K) కెప్టెన్స్(14K-16K+రూం, భోజన వసతి) కావలెను. ✆ 9949284246, 7794955995.

Tele Callers for Banking Process M/F, Age: 34 Below Sal: 10K to 18K+Incentives, Aarna Info Solutions, Tirupati, 9553112035, 9182913996.

కష్టపడేట్టు కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000 - 40,000, ఫ్రీ రూమ్+భోజనం, Hyd. Ph: 8317512135

మర్చంట్ నేవీలో ఖాళీలు పురుషుల కోసం డైరెక్ట్ షిప్పింగ్ కంపెనీ ఖాళీలు. విభాగం: ఇంజిన్, డెక్, కుక్. వయసు : 18-28. అర్హత:10వ తరగతి ఉత్తీర్ణత & అంతకంటే ఎక్కువ. Makira Marine Services Pvt. Ltd. Hyderabad (Telangana), Palakkad (Kerala) Ph: 6238686422.

మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9985188111, 9573833520.

Wanted Supervisor Cum Driver Minimum Degree10th above Company Name Balu Evergreen Schools & Constructions, Tirupati, 94408 56643.

ప్రముఖ కంపెనీలో పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500 rs. ✆9502615217, 9059663584

తిరుపతి జిల్లాలో కొత్తగా ప్రారంభించిన మా యాడ్ ఏజెన్సీ ఆఫీస్‌లో జాబ్ చేయుటకు 25 స్త్రీ/పు‌లు కావలెను. జీ.14వేలు+DA6వేలు+ఉచిత వసతి, Q: 10th-డిగ్రీ(P/F), సింధూ ప్రమోషన్, KK లేఅవుట్, TPT. Cell: 9908566508.

తిరుపతి జిల్లాలోని ప్రముఖ డిగ్రీ & జూనియర్ కాలేజీలో ప్రిన్సిపల్, మాథ్స్, కామర్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ లెక్చరర్లు లేడీ టెలి కాలర్స్, AOలు రిసెప్షనిస్ట్ కావలెను. 98471 17549.

శ్రీహరికోట షార్‌లో పనిచేయుటకు 2-5 సం॥ అనుభవం గల హెడ్ కుక్స్ (10th పాస్ & 1 సం॥ క్రాఫ్ట్ కోర్సు) & సర్వింగ్ స్టాఫ్ 10th పాస్ కావలెను. మంచి జీతం : వసతి + సబ్సిడీ భోజనం కలదు. సంప్ర : 7382744866, 8885538859

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ . 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact 9705444178 9951602970

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు కోరిక మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

ప్రతి మంగళ, శుక్రవారములలో

WE ARE HIRING A newly upcoming 2 wheeler company and its Group required the following candidates

Manager/Supervisor Graduate with 7-9 years experience in Managing the 2 wheeler sales and Developmental activities.

Accountants B.Com with min. 5 years experience in accountancy with good exposure to Tally ERP.

Sales Persons Min 3-5yrs experience in sales of 2 wheelers Company.

Service Persons Candidates with ITI can apply, experience in 2wheeler service preferred.

Qualified candidates can apply/send to

jhassautocorp@gmail.com, jhassagro9@gmail.com

JHASS AUTO CORP/ INDUSTRIES

D. No: 19/41/S5/1059, Jayanagar Street, Tirupati - 517501, A.P.

MOBILE : 9000202058, 9866629575

HURRY UP - AVAIL OPPORTUNITY

MICROBIOLOGIST - QA
Qualification: B.Sc or M.Sc Microbiology with 1 or 2 Year Experience

CHEMIST - QA
Qualification: B.Sc Chemistry with 1 or 2 year Experience (Fresher can also Apply)

REFREGERATION MECHANIC
Qualification: ITI or DIP in Refregeration or A.C. Mechanic

FITTER / WELDER
Qualification: ITI With 2 Year Experience

1st CLASS BOILER ATTENDANT : With 2 Year Experience

DME - 2 Year Experience

Please send Resume within 7 Days to
Personnel.ctr1@jainfarmfresh.com

Contact No. 9490108896

SREE KALYANARAMA COMPANY

KALICHEDU (V), SYDAPURAM (M), SPSR Nellore (Dt), A.P.

APPOINTMENTS

Sree Kalyanarama Company operating quarries having Pegmatite (Mica, Quartz & Feldspar) deposits for over a century in the state of AP is inviting applications for the following full time posts to work with the organisation in its offices or quarries at Guduru / Kalichedu, SPSR Nellore District, AP:

1) Position Assistant Manager - Accounts

Qualification: CA Inter MCOM graduate having minimum experience of at-least 3 to 5 years in the accounting domain. Responsibility: To handle entire accounts (incl. finalisation of accounts), TDS & GST compliances, Filing of tax returns, other statutory filings, Preparation of MIS, etc.

2) Position Geologist

Qualification: MSc (Geology) or MSc (Applied Geology) or equivalent qualification from a recognised university and having minimum experience of at-least 5 years in the pegmatite deposits. Responsibility: Shall be designated as a Geologist of group of quarries and shall be entrusted to carry out exploration work along with quality assessments, sampling, preparation of geological plans, etc.

Remuneration : At par with the industry.
Salary will not be a constraint for deserving candidates.

InterestedCandidates mayapply in confidence within 10 days with full bio-data (soft copy) along with latest passport photograph and salary expectations to the aforesaid email id.

Place : Gudur, SPSR Nellore Dist., AP
Date : April 16, 2024

Managing Partner
Sree Kalyanarama Company